# స్వర్గలోకపు సంత

## అంశం : 125

**స్వర్గంలో ప్రతి శుక్రవారం నాడు సంత ఏర్పాటవుతుంది.**

## అంశం : 126

**స్వర్గంలో శుక్రవారం నాటి సంతలో పాల్గొనే స్వర్గవాసుల సౌందర్యం రెట్టింపవుతుంది.**

## అంశం : 127

**స్వర్గంలో శుక్రవారం నాటి సంతలో స్వర్గలోకపు స్త్రీలు పాల్గొనరు. వారు తమ తమ ఇళ్ళల్లో ఉండగానే అల్లాహ్ వారి సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తాడు.**

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ఈ విధంగా పేర్కొన్నారు : "స్వర్గంలో ఒక సంత ఉంది. అందులో ప్రతి శుక్రవారం స్వర్గవాసులు పాల్గొంటారు. అప్పుడు ఉత్తర దిశ నుంచి ఒక గాలి వీస్తుంది. దాని దుమ్ము (కస్తూరి, కుంకుమపువ్వులతో కూడిన దుమ్ము) స్వర్గవాసుల ముఖాలపై, వస్త్రాల మీద పడినప్పుడు వారి సౌందర్యం ఇనుమడిస్తుంది. వారు తిరిగి తమ ఇళ్ళకు చేరుకున్నప్పుడు వారి భార్యల అందచందాలు కూడా మునుపటి కంటే అధికమై ఉంటాయి. ఆ సతీమణులు తమ భర్తలతో ఇలా పేర్కొంటారు: 'అల్లాహ్ సాక్షిగా! మా నుంచి వెళ్ళిన తర్వాత మీ సౌందర్యం ఎంతో అధికమయింది.' స్వర్గవాసులు ఇలా పేర్కొంటారు : 'అల్లాహ్ సాక్షిగా! మీ అందచందాలు కూడా మునుపటి కంటే ఎంతో అధికమయ్యాయి."

(దీనిని ముస్లిమ్ ఉల్లేఖించారు)[1]

---

**అథః సూచికలు :**

1. కితాబుల్ జన్నహ్ వ సిఫతు నఈమిహా